మత్తుకు యువత చిత్తు కావొద్దు..

డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంలో వక్తలు

జిల్లావ్యాప్తంగా ర్యాలీలు, అవగాహన సదస్సులు

సత్తుపల్లి, జూన్ 26 : నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి విచక్షణ కోల్పోతున్నారని, మానవీయ విలువలను లెక్క చేయడం లేదని ఏసీపీ రఘు అన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక జీవీఆర్ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పీ.రామచంద్రరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ రఘు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు సేకరించడం, వ్యాపారం చేసే వారిపై నేరాన్ని బట్టి శిక్షలు ఉంటాయన్నారు. డ్రగ్స్ తీసుకునేందుకు విద్యార్థులు, యువత గల కారణాలపై డ్రగ్స్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసరీన్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ టీ.కిరణ్, అధ్యాపకులు వీరన్న, మాధవి, బంగారీ, సారంగపాని, రాంబాబు, మధు, చెన్నారావు, శ్రీనివాస్, రాజ్యలక్ష్మీ, మల్లిక ఉన్నారు.

కొణిజర్ల, జూన్ 26 : కొణిజర్ల మండల పరిషత్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రాంబాబు, ఎస్సై జే.శంకర్‌రావు, ఆర్ఐ అశోక్, ఎంపీవో ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కారేపల్లి, జూన్ 26 : యువత మాదక ద్రవ్యాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రిన్సిపాల్ మొహమ్మద్ అక్తర్ అన్నారు. స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..యువత వారి తల్లిదండ్రులను, సమాజంలో ఉన్న ప్రతిఒక్కరికి అవగాహన కల్పించి మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.రాంప్రసాద్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కే.నాగలక్ష్మీ, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పెనుబల్లి, జూన్ 26 : పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రధానాచార్యులు ఎ.అనిత మాట్లాడుతూ.. సమాజంలో యువకులు ఎంతోమంది మత్తు పదార్థాలకు లోనవుతున్నారని, తద్వారా తమ జీవాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారన్నారు. వీఎం.బంజర ఎస్సై కే.వెంకటేశ్ మాట్లాడారు. విద్యార్థులు, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అధ్యాపకులు ఎ.అరవింద్‌బాబు, సతీశ్‌చంద్ర, రత్నాకర్, కాశారావు, దుర్గా, భాస్కర్‌రావు, శేషగిరిరావు, లైబ్రరేయిన్ కే.గురవయ్య, ప్రమీల, పూజ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

మధిర/ఎర్రుపాలెం/చింతకాని/బోనకల్లు/ముదిగొండ, జూన్ 26: మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. బుధవారం మధిర నియోజకర్గ వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు వంటి వాటిని యువత, విద్యార్థులు నిర్మూలించేందుకు సైనికుల్లా వ్యవహరించాలన్నారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్‌ఫ్రీ నెంబర్ 87126 71111కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ముదిగొండ పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.

ఖమ్మంరూరల్‌లో..

ఖమ్మం రూరల్, జూన్ 26 : ఖమ్మంరూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగిన అవగాహన సదస్సుకు ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి హాజరై యువకులను ఉద్దేశించి మాట్లాడారు. యువత పెడదోవ పడితే సమాజానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. సీఐ రాజిరెడ్డి, ప్రముఖ మానసిక వైద్యుడు కంభంపాటి సతీష్, సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, రూరల్ ఎస్‌హెచ్‌ఓ రామారావు, ముదిగొండ ఎస్‌హెచ్‌ఓ నరేష్, సింగరేణి ఎస్‌హెచ్‌ఓ రాజారాం, కామేపల్లి ఎస్‌హెచ్‌ఓ ప్రవీణ్, తిరుమలాయపాలెం ఎస్‌హెచ్‌ఓ గిరిధర్‌రెడ్డితోపాటు ఎస్సైలు పాల్గొన్నారు.

పిండిప్రోలులో ర్యాలీ

తిరుమలాయపాలెం, జూన్ 26 : పిండిప్రోలులో విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. తిరుమలాయపాలెం ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో శేషాద్రి, తహసీల్దారు రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీసుజాత, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ : వరంగల్ క్రాస్‌రోడ్డు ఏరియాలో పోలీసుల అవగాహన ర్యాలీ

సత్తుపల్లి : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏసీపీ రఘు

కొణిజర్ల : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

మధిర : మాట్లాడుతున్న మధిర సీఐ మధు

ఎర్రుపాలెం: ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది, విద్యార్థులు

బోనకల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, అధ్యాపకులు

చంద్రయ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామా సంతాపం

ఖమ్మం వ్యవసాయం/ వైరాటౌన్, జూన్ 26: బీఆర్ఎస్ వైరా మండల నాయకుడు ఏదునూరి శ్రీనివాసరావు తండ్రి ఏదునూరి చంద్రయ్య మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరారవు సంతాపం వ్యక్తం చేశారు. చంద్రయ్య ఇటీవల మరణించగా అతడి కుమారుడు శ్రీనివాసరావుకు నామా బుధవారం ఫోన్ చేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చంద్రయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ధైర్యంగా ఉండాలంటూ కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. అలాగే, మాజీ ఎంపీ నామా ఆదేశాలతో ఆయన క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి కనకమేడల సత్యనారాయణ నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు వైరా వెళ్లి చంద్రయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు చిత్తారు సింహాద్రియాదవ్, షేక్ సైదా, బాణాల వెంకటేశ్వరరావు, వీసం శ్రీనివాసరావు, రాధాకృష్ణ, కోటేశ్వరరావు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

వేంసూరు : మృతురాలి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

పెనుబల్లి, జూన్ 26 : మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా పాతకారాయిగూడెం గ్రామానికి చెందిన చీకటి రామారావు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లంకపల్లి గ్రామానికి చెందిన మాచినేని కృష్ణయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారిని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన కుంభగిరి ప్రభుదాస్ ఇటీవల మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, వైస్ ఎంపీపీ నల్గొండ నాగేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేశ్, చెక్కిలాల లక్ష్మణరావు, సెక్రటరీ భూక్యా ప్రసాద్, లగడపాటి శ్రీను, సత్యనారాయణ, లక్ష్మణరావు, వెంకట్రావు, పురుషోత్తం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు, జూన్ 26 : మండలంలోని వీ.వెంకటాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తాడిచర్ల సత్యనారాయణ మాతృమూర్తి వీరవెంకమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం పరామర్శించారు. ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాల వెంకటరెడ్డి, మారోజు సురేశ్, దొడ్డా వెంకటకృష్ణారెడ్డి, రావూరి శ్రీనివాసరావు ఉన్నారు.

సత్తుపల్లిటౌన్, జూన్ 26 : మండలంలోని బేతుపల్లి గ్రామానికి చెందిన చీపు చిన్ననారాయణస్వామి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య బుధవారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేశ్, నాగేశ్వరరావు, చీపు జగదీశ్, సత్యనారాయణ, మల్లయ్య, గజేంద్ర, పవన్, చందు, నిఖిల్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పువ్వాళ్ల కుటుంబానికి తుమ్మల పరామర్శ

సంపూర్ణమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లి, జూన్ 26 : మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పువ్వాళ్ల ఉమా తల్లి సంపూర్ణమ్మ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం వారి ఇంటికి వెళ్లి సంపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆయన వెంట నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

రఘునాథపాలెం, జూన్ 26: ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని చింతగుర్తి సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని రాంక్యాతండాకు చెందిన నారాయణ సింగ్ (65), దొనబండకు చెందిన కుర్రి లింగయ్య అనే ఇద్దరు వేర్వేరు ద్విచక్ర వాహనాలను నడుపుకుంటూ వచ్చి రఘునాథపాలెం చింతగుర్తి రోడ్డులో ఎదురెదురుగా వేగంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో నారాయణ సింగ్ అక్కడికక్కడే మృతిచెందాడు. లింగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీహరి తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పెనుబల్లి, జూన్ 26 : కల్లూరు మండలంలోని ఖాన్‌ఖాన్‌పేట శివారు ఓపెన్‌ప్లాట్‌లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో కల్లూరు ఎస్సై షాకీర్ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. వారి వద్ద నుంచి 104 పేకముక్కలు, రూ.1,560 నగదును స్వాధీనం చేసుకొని, ఆరుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

పెనుబల్లి, జూన్ 26 : మండలంలోని మండాలపాడు గ్రామానికి చెందిన గుర్రం రమేశ్ అనే యువకుడు అనారోగ్య సమస్యలు తట్టుకోలేక కలుపుమందు తాగి బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

అనారోగ్యంతో ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

వైరారూరల్, జూన్ 26 : మండలంలోని ముసలిమడుగు గ్రామానికి చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ము నాగేశ్వరరావు(45) గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మధిర, జూన్ 26: మధిరలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఖాళీ అయిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షేక్ షమీమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధిర పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు 2024–25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు పరిమిత సంఖ్యలో సీట్లు భర్తీ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

పెద్దాసుపత్రిలో అరుదైన ఆపరేషన్

ఖమ్మం సిటీ, జూన్ 26: జిల్లా సార్వజనీన ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్ జరిగింది. కడుపునొప్పితో వచ్చిన ఓ వ్యక్తికి కొన్ని గంటలపాటు శ్రమించి కడుపులోని చిన్న పేగులకు (హెర్నియా) విజయవంతంగా సర్జరీ చేశామని సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్ తెలిపారు. పెద్దాసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సత్తుపల్లి మండలం రాజుగూడెం గ్రామానికి చెందిన బీ.వెంకటేశ్వర్లు (40) మంగళవారం కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చినట్లు చెప్పారు. రోగిని పరిశీలించి తొలుత ఎక్స్‌రే, స్కానింగ్ చేసినా సమస్య నిర్ధారణ కాలేదన్నారు. సదరు విభాగపు హెచ్‌వోడీ ఆదేశానుసారం ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ధైర్యం చేసి ఓపెన్ సర్జరీ చేశారన్నారు. ఆక్రమంలో చిన్న పేగులు మెలికపడి ఉన్నాయని గుర్తించి వాటిని కత్తిరించి యథావిధిగా సరిచేసినట్లు వివరించారు. ఈ తరహా సమస్య అరుదుగా వస్తుందని తెలిపారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందని, పూర్తిగా కోలుకున్న తర్వాత డిశ్చార్జ్ చేస్తామని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బీ.కిరణ్‌కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ పవన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మసూద్‌పాషా, హెచ్‌వోడీ డాక్టర్ విజయ్, అనస్తీషియా డాక్టర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సర్జరీ అనంతరం రోగి వద్ద పెద్దాసుపత్రి వైద్యులు

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డీసీహెచ్

సత్తుపల్లిటౌన్, జూన్ 26 : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డీసీహెచ్ ఎస్.వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వెంకటేశ్వర్లు వానకాలంలో డెంగీ, చికెన్‌గున్యా, వైరల్ ఫీవర్స్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోగులకు అందుబాటులో ఉండాలని, మందులు అందుబాటులో ఉంచాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో సత్తుపల్లి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు, డాక్టర్ కిరణ్ పాల్గొన్నారు.

సాయిస్ఫూర్తిలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

ఎంపికైన విద్యార్థులు

సత్తుపల్లి, జూన్ 26 : మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం గిర్నార్‌సాఫ్ట్ అక్సిలోర్ సాఫ్ట్‌వేర్ కంపెనీ హైదరాబాద్ వారిచే రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ రిక్రూట్‌మెంట్‌లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులు 92 మంది హాజరుకాగా 18మందిని వివిధ రకాల ఉద్యోగాల కోసం ఎంపిక చేసినట్లు కంపెనీ హెచ్‌ఆర్ చందన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఊటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ.. పలు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు, ప్రతిభావంతులైన విద్యార్థులను ఒడిసి పట్టుకునేందుకు అనుసరిస్తున్న విధానమే ఈ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ అన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను హిట్రో అధినేత, రాజ్యసభ సభ్యులు, కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విదా, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డీ.ఎన్.వీ.కృష్ణారెడ్డి అభినందించారు.

క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఎస్‌బీఐటీ విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 26: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు తమ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఇన్ఫోకామ్ క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో ఉద్యోగాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. 185 మంది విద్యార్థులు వివిధ దశల్లో పరీక్షలకు హాజరుకాగా 68 మంది మౌఖిక పరీక్షకు అర్హత సాధించారని, చివరగా ఏడుగురు విద్యార్థులు ఉద్యోగాలు పొందారని వివరించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

కళాశాలకు కంప్యూటర్ల వితరణ

కళాశాలకు కంప్యూటర్లు అందజేస్తున్న దాత

మధిర, జూన్ 26: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మూడు కంప్యూటర్లతో పాటు, 20 కుర్చీలను దాత పుల్లఖండం సత్యనారాయణమూర్తి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎఎల్ఎన్.శాస్త్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలకు పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యాభివృద్ధికి చేయూతనందిస్తున్నారన్నారు. దాతలు ముందుకొచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. అనంతరం దాత పుల్లఖండం సత్యనారాయణ మూర్తిని కళాశాల సిబ్బంది, పూర్వ విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో మాదవరపు నాగేశ్వరరావు, పూర్వ విద్యార్థులు అశోక్‌బాబు, జమీర్, పాగి బాలస్వామి, చావా రామచంద్రరావు, లక్ష్మీపతిరావు, రవికుమార్, అధ్యాపకులు అరుణ, సుజాత, సిబ్బంది అష్జల్, హరిబాబు, సునీల్, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

అన్నం ఫౌండేషన్‌కు వితరణ

సరుకులు అందజేసిన అసోసియేషన్ బాధ్యులు

రఘునాథపాలెం, జూన్ 26: ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్‌కు బుధవారం వంట సరుకులు వితరణ చేశారు. మతిస్థిమితం కోల్పోయిన వందలాది మంది మానసిక దివ్యాంగులను చేరదీసి సపర్యలు చేస్తున్న ఫౌండేషన్ అధినేత అన్నం శ్రీనివాసరావును సంఘం బాధ్యులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్‌కు అవసరమైన వంట సరుకులు, బియ్యం, దుస్తులు అందజేశారు. అసోసియేషన్ బాధ్యులు కిషన్, బుర్ల కృష్ణ, నరేందర్, బండి కృష్ణ, వెంపటి ఉపేందర్, షేక్ జానీ, అబ్దుల్ రహీం , పాషా, గోవింద భద్రం, దిలీప్, స్వామి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ , నర్సింహరావు పాల్గొన్నారు.

యువకుడికి చేయూత

వైరారూరల్, జూన్ 26 : మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొల్లం సాయి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వెన్నుపూసకు పెద్ద గాయం కావడంతోపాటు ఎడమకాలు విరిగింది. దీంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత రూ.5వేలు సాయం అందించారు. సాయి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే రక్తదాన శిబిరాల్లో రక్తం దానం చేసేవాడని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో నల్లబోలు సునీత, నల్లబోలు సాయి, నేరెళ్ల రాకేశ్, బొల్లం ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సర్వే

తిరుమలాయపాలెం, జూన్, 26 : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయాధికారులు, సిబ్బంది సర్వే నిర్వహించారు. కూసుమంచి ఏడీఏ విజయచంద్ర, మండల వ్యవసాయధికారి నారెడ్డి సీతారామరెడ్డి సర్వేను పర్యవేక్షించారు. సర్వే ద్వారా రైతుబంధు పథకం పొందుతున్న వారిలో అనర్హులను గుర్తిస్తున్నట్లు తెలిపారు.

హుండీ లెక్కింపు

ఎర్రుపాలెం, జూన్ 26: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. 91 రోజులకు రూ.48,12,573 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కే.జగన్మోహన్‌రావు తెలిపారు. దేవాదయ శాఖ పరిశీలకులు ఆర్.సమత లెక్కింపును పర్యవేక్షించారు. దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ సూపరిండెంట్ కే.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్, ఉపప్రధాన అర్చకులు విజయదేవశర్మ, శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

'అందుబాటులో ఎరువులు'

చింతకాని, జూన్ 26 : చింతకాని సొసైటీ పరిధిలోని రైతులందరికి ఎరువులు సబ్సిడీపై పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి బుధవారం తెలిపారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జీలుగులు, పిల్లిపెసర్లు విత్తనాలు రైతులకు పంపిణీ చేశామని, డీఏపీ, యూరియా, 20–20–0–13, పోటాష్ తదితర కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సీఈవో మారగాని శ్రీనివాసరావు, సొసైటీ డైరక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి గనుల విస్తరణ పనులను సందర్శించిన సంస్థ డైరెక్టర్

గనుల విస్తరణ పనులను సందర్శిస్తున్న అధికారులు

సత్తుపల్లిటౌన్, జూన్ 26 : మండలంలోని కిష్టారం, జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనుల విస్తరణ పనులను సింగరేణి డైరెక్టర్ జీ.వెంకటేశ్వరరెడ్డి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్‌రాజు బుధవారం సందర్శించారు. గని విస్తరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బ్లాస్టింగ్ సమయంలో పాటించాల్సిన నిబంధనలను సంబంధిత అధికారులకు సూచించారు. షాలోమ్‌రాజు మాట్లాడుతూ.. బ్లాస్టింగ్ తీవ్రత పరిమితికి మించకుండా చూడాలని, చుట్టుపక్కల గ్రామాలకు ఇబ్బందికరంగా మారకుండా రక్షణతో కూడిన బొగ్గు వెలికితీతకు సహకరించాలన్నారు. గని విస్తర్ణలో మట్టి తవ్వకానికి నూతనంగా విధులు చేపట్టిన పీసీ పటేల్ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో కిస్టారం ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.వీ.నరసింహారావు, ప్రాజెక్టు ఇంజినీర్ లక్ష్మణ మూర్తి, మేనేజర్లు పీ.నరసింహారావు, రామకృష్ణ, సెక్యూరిటీ ఆఫీసర్ ఎ.శ్రీనివాసరావు ఉన్నారు.

బోనమెత్తిన భూక్యా తండా

కారేపల్లి, జూన్ 26 : మండలంలోని అప్పయిగూడెం గ్రామపంచాయతీ భూక్యా తండా గ్రామంలో బుధవారం గ్రామస్తులు ఘనంగా బోనాల పండుగను జరుపుకున్నారు. గ్రామంలోని బొడ్రాయి విగ్రహానికి, ముత్యాలమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ అజ్మీరా అరుణ మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో పిల్లాపాపలతో, పాడిపంటలతో ప్రతిఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరారు.

సవరణ
14.06.2024న సమస్త తెలంగాణ దినపత్రికలో ప్రచురించబడిన ఎ.వి. రామానుజాచార్యులు, అడ్వకేట్ గారి క్లయింట్ అయిన పయ్యావుల సభిత్ చౌదరి తండ్రి శంకరరావు గారి తరఫున ప్రచురించబడిన ప్రకటనలో క్లయింట్ పేరు పయ్యావుల సబిత చౌదరి అని తప్పుగా ప్రచురించబడినది. దానిని పయ్యావుల సభిత్ చౌదరి అని సవరించి చదువుకోగలరు.
ఎ.వి. రామానుజా చార్యులు, అడ్వకేట్
సెల్ : 9849400413

ప్రకాశ్‌నగర్ వైకుంఠధామాన్ని పరిశీలించిన మేయర్

రఘునాథపాలెం, జూన్ 26: ఖమ